**<u>శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:</u>**

# <u>సి.బి.ఐ., ప్రభుత్వం, మరియు న్యాయాధికారులు</u>

**అరుణ్ జైట్లీ**

ప్రతిపక్షనాయకులు (రాజ్య సభ)

బొగ్గు కుంబకోణం విషయంలో సుప్రీం కోర్టుకు సమర్పించడానికి ప్రస్తుత పరిస్తితులపై తయారు చేసిన నివేదిక తయారీలో న్యాయ శాఖా మంత్రి, ప్రధాన మంత్రిగారి కార్యాలయ అధికారులు జోక్యం చేసుకోవడంపై ఇటీవల వచ్చిన వార్తలు, ఇప్పటివరకు ఉనికిలో ఉన్న, ప్రభుత్వం సి.బి.ఐ. కార్యకలాపాల్లో జోక్యం చేసుకొంటున్నది అనే ఆరోపణలను ద్రువీకరిస్తూ ఉన్నాయి. గత క్రొద్ది ఏండ్లుగా, సి.బి.ఐ. నియంత్రణ అనేది ప్రభుత్వం నుండి పాలక పార్టీ కార్యకర్తల వద్దకు చేరింది.

సి.బి.ఐ. ని ఢిల్లీ స్పెషల్ పోలీసు (ఎస్టాబ్లిష్మెంట్) యాక్టు, 1946 క్రింద కేంద్ర ప్రభుత్వం కొరకు గూడచర్యం చేసేందుకు ఏర్పాటుచేసారు. కేంద్ర, ఇతర ప్రభుత్వోద్యోగులపై వచ్చే లంచాగొండి ఆరోపణలపై పరిశోధనలు జరపడం దాని ముఖ్యోద్దేశం. దాని అధికారుల నియామకాలు, బదిలీలు, పదవీ వ్యామోహాలను రెచ్చగొట్టే ఆశలు చూపడం లాంటి వాటిని చేజిక్కించుకొని, ప్రభుత్వం సి.బి.ఐ. కార్యక్రమాలకు స్వత్న్త్ర్య ప్రతిపత్తిని కలిగించే ఆశయాన్ని నీరుగార్చింది. అవినీతి వ్యతిరేకోద్యమం, ఏదైతే లోక్పాల్ కార్యాలయాన్ని సృష్టించాలని కోరిందో, ఆ తరువాత నేను, నా సహచరులు శ్రీ రాజీవ్ ప్రసాద్ రూడి, శ్రీ భూపేంద్ర యాదవ్ లతో కలిసి సి.బి.ఐ. స్వాతంత్ర్య ప్రతిపత్తిని ప్రతిపాదిస్తూ రాజ్య సభ సెలెక్టు కమిటీకి ఒక పత్రాన్ని సమర్పించాము. ఆ పత్రంలో ఇలా తెలిపాము:

పైన పేర్కొన్న అంశాల వెలుగులో, సి.బి.ఐ. ని రాజకీయంగా దుర్వినియోగం చేయడం ద్వారా ఆ సంస్థ యెక్క ప్రాముఖ్యత క్షీణించింది. అందువలన, సి.బి.ఐ. ని నియంత్రించే అధికారాలను కేంద్ర ప్రభుత్వం యెక్క

సిబ్బంది విభాగం నుండి లోక్పాల్ కి బదిలీచేసి, అక్కడకు వచ్చే అవినీతి ఆరోపణలను విచారించే బాధ్యతను అప్పగించాలి. అదికాకుంటే, సి.ఇ.ఐ. యెక్క స్వతంత్ర్యతను కాపాడేందుకు, రాజకీయవాదుల జోక్యం నుండి తప్పించేందుకు, ఇతర సలహాలతో కలిపి ఈ సూచనలు కూడా చేస్తున్నాము:

- సి.బి.ఐ. రెండు శాఖలను కలిగి ఉండాలి. సి.బి.ఐ. డైరెక్టరు మొత్తం సంస్థకు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఆయన అధ్యక్షతన విడిగా పిర్యాదు విచారణ విభాగం పనిచేస్తుంది.
- సి.బి.ఐ. యెక్క పరిశోధన, పిర్యాదు విచారణ విభాగాలు స్వతంత్ర్యంగా పనిచేయాలి.
- సి.బి.ఐ. యెక్క అధ్యక్షులు, పిర్యాదు విచారణ అధ్యక్షులను నియమించే నిర్ణయాన్ని, ప్రధాన మంత్రి, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు, మరియు లోక్పాల్ అధ్యక్షులతో కూడిన కూటమి తీసుకోవాలి.
- సి.బి.ఐ. యెక్క అధ్యక్షులు, పిర్యాదు విచారణ అధ్యక్షులు ఇద్దరూ నిర్ణీత పదవీకాలాన్ని కలిగి ఉండాలి.
- సి.బి.ఐ. యెక్క అధ్యక్షులను, పిర్యాదు విచారణ అధ్యక్షులను ఇద్దరికీ పదవీ విరమణ తరువాత ఇతర ప్రభుత్వోద్యోగాలకు అర్హత కల్పించరాదు.
- లోక్పాల్ గారు సి.బి.ఐ. కి అప్పచెప్పిన కేసుల పర్యవేక్షణ, వాటిపై సూచనలు ఇచ్చే అధికారం లోక్పాల్ కే ఉండాలి.
- ఒక కేసును పర్యవేక్షిస్తున్న అధికారిని బదిలీ చేయాల్సి ఉంటే, దానికి లోక్పాల్ వద్ద నుండి ముందస్తు అనుమతి అవసరం.
- సి.బి.ఐ. తరపున, లేక దానికి న్యాయ సలహా ఇచ్చే న్యాయవాదుల బృందం ప్రభుత్వం నుండి స్వతంత్ర్యంగా ఉండాలి. వారిని పిర్యాదుల విచారణ డైరెక్టరు ఎంపికతో, లోక్పాల్ యెక్క అనుమతితో, నియమించాలి.

కానీ సెలెక్టు కమిటీ ఆ సలహాలను నీరుగార్చి, ఈ క్రింది సలహాలను అనుమతించింది.

జరిగిన చర్చల్లో వాద ప్రతివాదాల తరువాత వచ్చిన సూచనలను దృష్టిలో ఉంచుకొని, కొన్ని సలహాలను ఆమోదించడం జరిగింది. ఈ కమిటీ సలహాలు ఈ విధంగా ఉన్నాయి:

i. సి.బి.ఐ. పిర్యాదులను విచారించేందుకు ప్రత్యేకమైన పిర్యాదుల విచారణ డైరెక్టరు ఉండాలి, అతను సి.బి.ఐ. అధ్యక్షుల ఆధ్వర్యంలో పనిచేయాలి. సి.బి.ఐ. డైరెక్టరు మొత్తం సంస్థకు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

ii. సి.బి.ఐ. డైరెక్టరును ప్రధాన మంత్రి, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు, మరియు భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన కూటమి నియమించాలి.

iii. పిర్యాదుల విచారణ డైరెక్టరును సి.వి.సి. నియమించాలి.

iv. సి.బి.ఐ. యొక్క అధ్యక్షులు, పిర్యాదు విచారణ అధ్యక్షులు ఇద్దరూ ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత పదవీకాలాన్ని కలిగి ఉండాలి.

v. లోక్పాల్ గారు సి.బి.ఐ. కి అప్పచెప్పిన కేసుల పర్యవేక్షణ, వాటిని నిర్దేశించే అధికారం లోక్పాల్ కే ఉండాలి.

vi. లోక్పాల్ అప్పచెప్పిన కేసులను విచారించే సి.బి.ఐ. ఆధికారుల బదిలీలు లోక్పాల్ గారి అనుమతితోనే జరగాలి.

vii. లోక్పాల్ అప్పచెప్పిన కేసులకోసం కావాల్సిన న్యాయవాదులను, ప్రభుత్వేతర న్యాయవాదులను, లోక్పాల్ అనుమతితో సి.బి.ఐ. నియమించవచ్చు.

కేంద్ర కేబినేట్, సెలెక్టు కమిటీ ఇచ్చిన సూచనలను మరలా నీరుగార్చింది, ముఖ్యంగా వాటిలో మూడింటిలో ఎక్కువ మోతాదు మార్పులను చేసింది. అది ఏమిటంటే

a. ఏ ఉద్యోగిపైనైతే నేరారోపణ పిర్యాదు లోక్పాల్ కి అందుతుందో దానిపై చర్యతీసుకొనే ముందు ఆ విషయాన్ని ఆ ఉద్యోగికి లోక్పాల్ తెలియపరచాలి.
b. పరిశోధక అధికారిని లోక్పాల్ అనుమతి లేకుండానే ప్రభుత్వ బదిలీ చేయగలదు.
c. సి.బి.ఐ. డైరెక్టర్లను మారల ప్రభుత్వ ఉద్యోగాల్లోకి తీసుకోవచ్చు, అంటే వారికి ముందు సహకరించే హామీతో వారిని వశం చేసుకొనే ప్రయత్నం.

లోక్పాల్ చట్టాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం సుముఖంగా లేదు. నేను నా ఇద్దరు సహచరులతో కలిసి పంపిన సలహాలు చాలా హేతుకమైనవి, అవి ఆ సంస్థ యొక్క స్వతంత్ర్యప్రతిపత్తికి, నిర్ణయాదికారానికి తోడ్పడుతుంది.

ప్రభుత్వం తరపున వాదించే, దానికి సలహ్ ఇచ్చే న్యాయవాదులు స్వాతంత్ర్యప్రతిపత్తి కలిగిన వారుగా ఉండాలని మా సిఫార్సుల్లో మేము సలహ్ ఇచ్చాము. వారిని పిర్యాదుల విచారణ డైరెక్టరు, లోక్పాల్ గారి ఆమతితో నియమించాలి. ఆ సందర్భంలో, అట్టార్నీ జనరల్ కి, అడిషనల్ సాలిసిటర్ జనరల్ కి మధ్య జరిగిన వికృత యుద్ధాన్ని గురించి మేము ఊహించలేదు. కానీ ప్రభుత్వం యొక్క రాజకీయ ఎత్తుగడలను న్యాయాధికారుల ద్వారా కొనసాగిస్తున్నట్టు మాకు తెలుసు. అలా న్యాయాధికారుల పరపతి గౌరవం క్రమంగా క్షీణించింది. ఒకవిధంగా దానిని పూర్తిగా విడనాడారు. ప్రభుత్వానికి, కోర్టులకు రాజ్యాంగ సలహాదారులుగా ఉండాల్సింది పోయి, వారు ప్రభుత్వం యొక్క చట్ట రాజకీయ నిర్వహణకు ఊతాలుగా మారారు. యు.పి.ఎ. ప్రభుత్వ కాలంలో నియమింపబడిన న్యాయాధికారులు వారి కార్యాలయాల పరపతినే తాకట్టుపెట్టారు. నీతిగా

ఉండాలనుకొనే వారు కొనసాగడంకంటే పదవిని విడనాడడమే సబబుగా భావించారు. ఇప్పటి వివాదం, సి.బి.ఐ. స్వాతంత్ర్యప్రతిపట్టికంటే న్యాయాధికారుల స్వాతంత్ర్య ప్రతిపత్తి, మరియు నిర్న్యాయాధికారాల ప్రాముఖ్యతను మరింత వెలుగులోకి తెచ్చింది. సంస్థల ప్రాధాన్యత దిగజారుతున్న ఈ తరుణంలో, ఈ సంస్థలను పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది, దానిలో భాగంగా ప్రభుత్వానికి సంబంధం లేని న్యాయాధికారులు సి.బి.ఐ. తరపున వాదించడానికి గానీ, సలహాదారులుగాగానీ ఉండాలి. ఈ న్యాయాదికారులను పిర్యాదు విచారణ డైరెక్టరు గారు, లోక్పాల్ యొక్క అనుమతితో, నియమించాలి.

ప్రభుత్వ లేక ప్రజాసేవకుడుపై నేరారోపణ ఉన్న ఎన్నో సందర్భాల్లో వాటిని విచారానాదికారులను నియమించే అధికారం ప్రభుత్వానికి లేదు. యు.పి.ఎ. ప్రభుత్వం న్యాయాదికారుల వ్యవస్థను భ్రష్టుపట్టించింది. దిగజారుతున్న అదే సంస్థ ఈ రోజు యు.పి.ఎ. ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టింది. అత్యున్నత కోర్టు ప్రభుత్వాన్ని తప్పుపట్టడం అనేది సరైనదే. తప్పు చేసిన వారు దానికి బాధ్యత వహించాలి. ప్రభుత్వం తమ బాధ్యతను ప్రదర్శించడానికి, సెలెక్టు కమిటీకి మేము లోక్పాల్ చట్టం విషయంలో చేసిన సలహాలను అంగీకరించేందుకు సమయం ఆసన్నమైనది.

(ఏప్రిల్ 30, 2013 నాడు వ్రాసిన వ్యాసం)